క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌ను కలిసిన ఆర్టీసీ డీఎం


బీర్ల ఐలయ్యకు పూలబొకే ఇస్తున్న డీఎం

యాదగిరిగుట్ట: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను బుధవారం యాదగిరిగుట్టలోని తన నివాసంలో గుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే డిపో మేనేజర్‌గా మురళీకృష్ణ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ యాదగిరి క్షేత్రానికి భక్తులు ఆర్టీసీ బస్సుల్లో వస్తున్న నేపథ్యంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.

కిరాణ, బార్ అసోసియేషన్ల అధ్యక్షులకు సన్మానం


వెంకటాచలపతి, వెంకటేష్‌లను సన్మానిస్తున్న మిత్రులు

చౌటుప్పల్: ఇటీవల నూతనంగా ఎన్నికైన కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు కాంసెట్టి వెంకటేష్‌గుప్తతోపాటు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతిలను బుధవారం 1992–93 బ్యాచ్‌కు చెందిన పదో తరగతికి చెందిన తమ స్నేహితులు ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించి అభినందించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, ముత్యాల హన్మంతరెడ్డి, గోశిక బాలరాజు, గజం ఆనంద్, డాక్టర్ కె.రాజుచారి, చెరుకు మల్లేష్, సుర్కంటి భుజంగారెడ్డి, నూనె జంగయ్య పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

భువనగిరిటౌన్: దేశంలో ఉద్యోగ, కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలోని దుంపల మల్లారెడ్డి భవనంలో నిర్వహించిన జిల్లా వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎండీ.పాషా, గొరిగె సోములు, మాయ కృష్ణ, సుబ్బూరు సత్యనారాయణ, సిలివేరు రమాకుమారి, గడ్డం ఈశ్వర్, బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్, పైళ్ల గణపతిరెడ్డి, పొట్ట యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి


మోత్కూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ న్విహించి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల పాత్ర కీలకం


కెమెరాలను ప్రారంభిస్తున్న సురేష్‌కుమార్

భువనగిరి టౌన్: నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తులో సీసీ కెమెరాల పాత్ర కీలకమని భువనగిరి రూరల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్, భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామంలోని పూర్ణగిరి శ్రీసుదర్శన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో, భువనగిరి పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వారు వేర్వేరుగా ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో భువనగిరి పట్టణ ఎస్‌ఐ కుమారస్వామి, ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి, సోలి పురం శ్రీకాంత్‌రెడ్డి, ప్రధానార్చకులు పాల్గొన్నారు

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారి మీద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు మున్సిపల్ అధికారులు బుధవారం రంబుల్స్ స్ట్రిప్స్ (స్పీడ్ బ్రేకర్లు) ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారణకు పాత బస్టాండ్, ఎస్‌బీఐ, చెరువు కట్ట, హైస్కూల్ పరిసరాల్లో వీటిని అమర్చారు. మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్‌కు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంతకాలం.. వైకుంఠధామాలు!


పనులు నిలిచిపోవడంతో కంపచెట్లు, పిచ్చి మొక్కలతో నిండిన మోడ్రన్ వైకుంఠధామం


కొత్తగుండ్లపల్లిలో అసంపూర్తిగా వైకుంఠధామం

- నిధుల లేమితో నిలిచిన నిర్మాణ పనులు
- అంతిమ సంస్కారాలకు అవస్థలు

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీ పరిధిలోని పాత గుండ్లపల్లి, కొత్త గుండ్లపల్లి, గణేష్‌నగర్, పెద్దిరెడ్డి గూడెంలో వైకుంఠధామాల నిర్మాణాలకు బ్రేకులు పడ్డాయి. ప్రారంభంలో పనులు వేగంగా కొనసాగినా.. నిధులలేమి తదితర కారణాల వల్ల మధ్యలోనే నిలిచిపోయాయి. మూడేళ్ల నుంచి పనులు పూర్తికాకపోవడంతో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు నిర్వహించేందుకు పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పరిస్థితి ఇలా..

- పాతగుండ్లపల్లి(6వ వార్డు)లోని హిందూ శ్మశానవాటికలో ఆధునిక హంగులతో వైకుంఠధామం నిర్మించేందుకు గత ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసింది. 2022 ఏప్రిల్ 6న పనులకు శంకుస్థాపన చేయగా.. మరుసటి రోజు నుంచే కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాడు. ప్రహరీ, బర్నింగ్ ప్లాట్‌ఫాం, పూజ స్టోర్, దింపుడుగల్లం ప్లాట్‌ఫాం, స్నానపు గదులు, టాయిలెట్లు పూర్తి చేశాడు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశాడు. సీసీ రోడ్డు, ఆర్చిగేట్, దహనసంస్కారాలకు వచ్చిన వారు కూర్చోవడానికి ప్లాట్‌ఫాం, ప్లాస్టింగ్, విద్యుత్, వాచ్‌మన్ గది, ప్లంబింగ్, పేయింటింగ్ పనులతో పాటు మొక్కలు నాటాలి. నిధుల లేమితో రెండేళ్ల క్రితం పనులు నిలిచిపోయాయి.
- కొత్తగుండ్లపల్లిలో వైకుంఠధామం నిర్మాణానికి రూ.28.50లక్షలు మంజూరయ్యాయి. గత ఏడాది ఆగస్టులో పనులు ప్రారంభించారు. నిధులు సరిపడా ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగడం లేదు.
- గణేష్‌నగర్‌లో రూ.13 లక్షలతో వైకుంఠధామం పనులు చేపట్టారు. స్టోర్‌రూం, ఆర్చి పనులు పెండింగ్‌లో ఉన్నాయి.
- పాతగుట్ట పరిధిలోని పెద్దిరెడ్డిగూడెంలో నిర్మిస్తున్న వైకుంఠధామానికి రూ.16.50 లక్షలు మంజూరయ్యాయి. ఇక్కడ టాయిలెట్లు, ఆర్చి నిర్మాణం చేయాల్సి ఉంది.

> **త్వరలోనే పూర్తిచేస్తాం**
>
> 6వ వార్డులో నిర్మిస్తున్న మోడ్రన్ వైకుంఠధామం నిర్మాణ పనుల్లో జాప్యం ఏర్పడింది వాస్తవమే. బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడని తెలుస్తుంది. మిగతా మూడు చోట్ల నిర్మిస్తున్న వైకుంఠధామాల పనులు తుది దశలో ఉన్నాయి. వీటిని త్వరలోనే పూర్తి చేస్తాం.
>
> – అజయ్‌కుమార్‌రెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్

ఫైరవీలు లేకుండా లబ్ధిదారులకు చెక్కులు


యాదగిరిగుట్టలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న విప్ బీర్ల ఐలయ్య


భువనగిరిటౌన్ : చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

యాదగిరిగుట్ట: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు విషయంలో ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా లబ్ధిదారులకే అందజేస్తున్నామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 470 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఇవ్వని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్యరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ శ్రీశైలం, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ఆయా మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర

భువనగిరిటౌన్ : భారత రాజ్యాంగాన్ని మార్చేందకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం 77 మంది లబ్ధిదారలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్ సంధ్యారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని పీఏసీఎస్ మాజీ చైర్మన్ పక్కీరు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పక్కీరు నర్సిరెడ్డి అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి మండలం పెద్దగూడెంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ గట్టు రాంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిగింజనూ ప్రభుత్వమే కొంటుంది

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


రామన్నపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట: రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం రామన్నపేట వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపీ వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో ఎప్పుడూలేని విధంగా కోతలు ప్రారంభమైన వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతులు దళారులు, రైసుమిల్లులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, ఏపీఎం రాంప్రసాద్ మార్కెట్‌డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, నాయకులు ఎండీ రెహాన్, వనం చంద్రశేఖర్, ఎండీ జమీరుద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, సాల్వేరు లింగం, పిట్ట వెంకట్‌రెడ్డి, ఏండీ అక్రం, ఎండీ ఖరీం, లెంకల ప్రవీన్ సుర్వి సతీష్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

యాదగిరిగుట్టరూరల్: రైతులు.. దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి అన్నారు. మండలంలోని కాచారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్‌లు, వగ్గ లలిత, గాండ్ల కిష్టయ్య, మాజీ సర్పంచ్ కొండం అశోక్‌రెడ్డి, ఉప్పు శ్రీరాములు, ఎడ్ల రాంరెడ్డి, మల్లారెడ్డి, సీఈవో ఆంజనేయులు, సెంటర్ ఇన్‌చార్జి ఎండీ జహంగీర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మోత్కూరు: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూరు మండలంసదర్శాపురం గ్రామంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం చైర్మన్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వడ్డేమాన్ కీర్తి, ఏపీఎం ఎం.వెంకటేశ్వర్లు, సీసీ మల్లెబోయిన లక్ష్మణ్, రైతులు దొండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అడ్డగూడూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ చేడె చంద్రయ్య అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండలం కంచనపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఓ పాండురంగాచారి, ఏఈఓ దయాకర్, సీఈఓ వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ విద్యాసాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జోజి, వీరస్వామి, కృష్ణ పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి


ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

భువనగిరి టౌన్: రైతాంగం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం భువనగిరిలో కలెక్టర్ ఎదుట రైతు సంఘం జిల్లా సమితి నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ రైతులకు రూ.2 లక్షలకుపైగా రుణమాఫీ చేయాలని, సాగయ్యే భూములన్నింటికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి రూ.6 వేల నుంచి రూ.18 వేలకు పెంచాలన్నారు. ఈ ధర్నాలో సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పుల కొమురయ్య, ఎలగందుల అంజయ్య, సహాయ కార్యదర్శి జక్క దయాకర్‌రెడ్డి, నాయకులు నరికె యాదయ్య, తెడ్డు ఆంజనేయులు, బోదాసు స్వామి, గుర్రం పద్మారెడ్డి, యుద్ధంరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, సోమన ఐలయ్య, కూర వెంకటేష్, ఎనగండ్ల రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు.. నర్రా రాఘవరెడ్డి


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : శాసన సభ్యుడిగా పేదలకు విశేష సేవలందించిన నర్రా రాఘవరెడ్డి నేటితరం కమ్యూనిస్టులకు, ప్రజాప్రతినిధులకు ఆదర్శప్రాయుడని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ అన్నారు. బుధవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో నర్రా రాఘవరెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,మాయ కష్ణ , గడ్డం వెంకటేష్, ప్రజాసంఘాల నాయకులు వడ్డేబోయిన వెంకటేష్, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదయ్య, గడ్డం ఈశ్వర్, దండు గిరి, ధ్యానబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనతోనే అన్నివర్గాలకు న్యాయం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్


రామన్నపేట : మునిపంపులలో జెండావిష్కరణలో పాల్గొన్న బీజేపీ నాయకులు

భువనగిరిటౌన్ : ప్రధాని నరేంద్ర మోదీ పాలనతోనే దేశంలోని అన్నివర్గాలకు న్యాయం జరుగుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా ఆ పార్టీ భువనగిరి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెం, వడాయిగూడెం, చీమలకొండూరులో జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్, బబ్బూరి సురేష్‌గౌడ్, నల్లమాస్ శేఖర్‌గౌడ్, ఎనబోయిన మహేష్, మధు పాల్గొన్నారు.

రామన్నపేట:మండలంలోని మునిపంపుల గ్రామంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి నకిరేకంటి మొగులయ్య, ఆ పార్టీ మండల అధ్యక్షుడు బండా మధుకర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరులో బుధవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, బూత్ అధ్యక్షుడు జినుకల దశరథ, కె.నాగార్జున్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, దొంతి నర్సింహ్మారెడ్డి, నియోజకవర్గ కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, పోచం సోమయ్య, నాయకులు ఎడ్ల రాము, చేకూరి మల్లేష్, కందుకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో మోదీ ఫొటో పెట్టాలి

రేషన్ షాపుల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫొటో ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఇన్‌చార్జి తహసీల్దార్ ఎం.ఉపేందర్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాన్నాల శేఖర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

వలిగొండ: వలిగొండలో జరిగిన బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో బీజేపీ జిల్లా నాయకుడు చిక్క కృష్ణ, కొప్పుల యాదిరెడ్డి, బోళ్ల సుదర్శన్, బందారపు లింగ స్వామీ, రాచకొండ కృష్ణ, బందారపు రాములు, కందుల తానేశా, బచ్చు శ్రీనివాస్, మంద నర్సింహ, బొడిగె ఆనంద్, లోడే లింగ స్వామీ, మారోజు అనిల్ కుమార్, కొత్త రాం చెంద్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకే పంపాలి


మోత్కూరు : పాలడుగులో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

మోత్కూరు: మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలోనే తమ పిల్లలను చేర్పించాలని పాఠశాల ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వై.కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ సకల సదుపాయాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలకే పిల్లలను పంపాలని తల్లిదండ్రులను కోరారు.

అడ్డగూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ సబిత అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండలం డి.రేపాకలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రచారం నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిచాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

ఘనంగా ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం


భువనగిరి టౌన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో బుధవారం ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తూ వారికి అండగా నిలబడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎన్‌ఎస్‌యూఐ అవతరించిందన్నారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భువనగిరి ఉపేందర్, కొండోజు రోహిత్, ఎండీ.అబెద్, పోతరాజు శివసాయి, నల్లమాస రాకేష్, చీదర కంటి నవీన్, ఉగ్గి ప్రసాద్ ఉన్నారు.

విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం

విద్యార్థుల సమస్యలపై ఎన్‌ఎస్‌యూఐ నిరంతరం పోరాడుతోందని ఆ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎడమ పవన్ అన్నారు. బుధవారం ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భువనగిరిలో జిల్లా ఉపాధ్యక్షుడు నోముల తరుణ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శరత్, నోముల కమల్, మల్లికార్జున్, రాకేష్, పవన్, క్రాంతి, శివ, మనోజ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో బుధవారం ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యూఐ జెండాను పట్టణ అధ్యక్షుడు కుక్క అరుణ్‌ప్రకాశ్ ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ కార్యదర్శి కుక్క కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చేరాల సుధీర్‌కుమార్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రుద్ర చందు, పట్టణ ప్రధానకార్యదర్శి జినుకల జయసూర్య, నాయకులు పెంట నవీన్, గంగదేవి మహేశ్, చేరాల మహేందర్, కుక్క వంశీ, నవీన్, సన్నీ, భాను పాల్గొన్నారు.

చౌటుప్పల్: ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం చౌటుప్పల్‌లోని రాజీవ్ స్మారక భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎన్‌ఎస్‌యూఐ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ దేవేందర్, బోయ రామచంద్రం, రాచకొండ భార్గవ్, భీమనపల్లి శివ, నవీన్, శివ, శ్రీధర్, ప్రకాష్, నిరంజన్, సంపత్, వంశీ, అరవింద్, రాజు పాల్గొన్నారు.

ధర్మేందర్‌రెడ్డికి పరామర్శ


నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు: మోత్కూరు మండలం దాచారం గ్రామంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన సంఘం మాజీ కార్యదర్శి నేవూరి ధర్మేందర్‌రెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల మరణించడంతో బుధవారం ఆ కుటుంబాన్ని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కలిసి పరామర్శించారు. పిచ్చమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ధర్మేందర్‌రెడ్డికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, మోత్కూరు మండల అధ్యక్షుడు పబ్బు ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు జంగ శివ, నాయకులు గడ్డం సతీష్, మహేష్, అహ్మద్, వినయ్, శ్రవణ్, పంజాల రాజు, పవన్ తదితరులున్నారు.

చంద్ర రాజేశ్వరరావుకు నివాళి


నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : ఆదర్శ జీవి చంద్ర రాజేశ్వరరావు ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలి సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భువనగిరిలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం రాజేశ్వరరావు వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ఏశాల అశోక్, కొల్లూరి రాజయ్య, పుట్ట రమేష్, దాసరి లక్ష్మయ్య, ఉప్పుల కొమురయ్య, ఎలగందుల అంజయ్య, జక్కదయాకర్ రెడ్డి, తెడ్డు ఆంజనేయులు, నరిగె యాదయ్య, బోదాసు స్వామి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి


భూదాన్ పోచంపల్లిలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు


మోత్కూరు: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నేతలు

యాదగిరిగుట్ట: పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రూడాయిల్ ధరలు నిలకడగా ఉన్నప్పటికీ వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజల మీద భారం మోపుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఆరె పుష్ప, ఊట్కూరి బాలమణి, గోదా సువర్ణ, కొన్నె ముత్తమ్మ, గుండు మమత, కొన్నె మహేశ్వరి, కొన్నె మమత, లలిత ఉన్నారు.

యాదగిరిగుట్టరూరల్: పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం చిన్నగౌరాయపల్లి గ్రామంలో పెంచిన గ్యాస ధరలను తగ్గించాలని సీపీఐఎంఎల్, పీవైఎల్ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్‌తో నిరసన చేశారు. కార్యక్రమంలో కొంగర సాయిరాం, గడ్డం యాదగిరి, ప్రమీల, శ్యామల, లక్ష్మీ, శేఖర్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో గ్యాస్‌సిలిండర్‌తో సిరసన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు కోట రాంచంద్రారెడ్డి, దుబ్బాక జగన్, నాయకులు మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, పొనమోని కృష్ణ, గూడురు కృష్ణారెడ్డి, అనసూయ, అలీ, సాయి, రాంచంద్రం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

మోత్కూరు: గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడాన్ని నిరసనగా బుధవారం మోత్కూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, కురుమిళ్ల ప్రమీల, గంజి భాగ్యమ్మ, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, లెంకల వేణు, మల్లారెడ్డి, పేలపూడి మధు తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు మహాపూజ

భువనగిరిటౌన్ : వాసవి నిత్యాన్నదాన సత్రం, వృద్ధాశ్రమం ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి పరిధిలోని సురేంద్రపురిలో మహా పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు అయితా రాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ తెలిపారు. గురువారం భువనగిరి పట్టణంలోని దానికి సంబంధించిన కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఆలేరురూరల్: మండలంలోని కొలనుపాకలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. యజమాని వల్లెపు భరత్‌పూ కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

రూ.25 వేల విరాళం

వలిగొండ: మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ కేంద్రానికి టేకులసోమారం గ్రామానికి చెందిన రేఖల అంజయ్యగౌడ్ బుధవారం రూ.25 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ నరేష్‌రెడ్డి, ఆలయ ఈఓమోహన్‌బాబు పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ షాహెదాబేగం, వైద్యులు మహాలక్ష్మి, మధు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్కో) కార్యదర్శి పోచం సోమయ్య బుధవారం ఇన్‌చార్జి తహసీల్దార్ ఉపేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట చేకూరి మల్లేష్ ఉన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

మోత్కూరు: మోత్కూరులోని అంగడిబజార్‌లో ఉన్న శ్రీ సీతారామచంద్రఅభయాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం రాహు, కేతువుల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మోత్కూరుకు చెందిన బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్ యాదవ్ రాహు, కేతువుల విగ్రహాలను దేవాలయానికి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులు భార్య శివార్ల జ్యోతి, కుమారుడు శివార్ల మణికంఠ, కూతురు శివార్ల మాలిక, ఆలయ అర్చకులు పారునంది సూరిబాబు శర్మ, పారునంది హరిబాబు శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

యాదగిరిగుట్ట: పట్టణంలో ఈ నెల 13న నిర్వహించనున్న గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయపద్రం చేయాలని ఆ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.శ్రీహరి యాదవ్ కోరారు. యాదగిరిగుట్టలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యం, యువజన గౌరవ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు పసుల బాలయ్య, సోము రమేష్, ఆకుల శ్రీనివాస్ తదితరులున్నారు.